RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 88 పేజీలు - 06 వెల - 02/- గురువారం 20 ఫిబ్రవరి 2025



## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘన నివాళి

అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

వివరాలు 2లో

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

● ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష



అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి19: అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,

వివరాలు 2లో



## ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

☛ రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి

☛ ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం

☛ ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం

☛ నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

అక్షర వేదం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19: ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి

వివరాలు 2లో

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



అక్షర వేదం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

☛ ఎపి, తెలంగాణకు కూడా అందులో కేటాయింపులు



అక్షర వేదం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ

వివరాలు 2లో



☛ అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

☛ కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

☛ పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ

☛ బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్

## వందశాతం మళ్లీ మనదే అధికారం

అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

వివరాలు 2లో



## వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

☛ 4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు

☛ సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు

అక్షర వేదం/వనపర్తి,ఫిబ్రవరి19: జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో

వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

☛ కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే



అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి19: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరపున వాదనల కోసం లాయర్ సిద్దార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

## సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

- సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్





## పగటి కలలుకంటున్న గులాబీ నేత

☛ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల ☛ విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి




## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

# ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది.తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూపాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ ÷ూఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు విడుదల చేయగా.. 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు రిలీజ్ చేసింది.

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి రూ. 4.20 లక్షల కోట్లు జరిమానా వేసిన తప్పులేదు : కేటీఆర్

**అక్షర వేదం/సూర్యాపేట,ఫిబ్రవరి19:** సింగపూర్ పార్లమెంట్‌లో రెండు అబద్ధాలు చెప్పిన ఎంపీకి 14వేల డాలర్ల జరిమానా విధించిన విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావించారు. మరి కాళేశ్వరం గురించి, రాష్ట్ర అప్పుల గురించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి, రైతు రుణమాఫీ గురించి, రైతు బంధు గురించి, నాలుగు వేల పింఛన్లు అని, మహిళలకు రూ.2500 అని.. ఇలా 420 అబద్ధాలు చెప్పిన ముసలి నక్క కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి 4.20 లక్ష కోట్ల జరిమానా వేసిన తప్పులేదని విమర్శించారు. పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధాలు చెప్పినందుకు భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ ప్రీతమ్ సింగ్ (48)కి అక్కడి కోర్టు జరిమానా విధించింది. ఒక్కో అబద్ధానికి రూ.7వేల సింగపూర్ డాలర్ల చొప్పున.. రెండు అబద్ధాలకు 14వేల సింగపూర్ డాలర్లను కట్టాలని ఆదేశించింది.

## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 19వ వాయిదాను రైతులకు ఈ నెలలో చెల్లించనున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది. పిఎం కిసాన్ యోజన 19వ వాయిదా చెల్లింపులు ఈ నెల 24 నుంచి జరుగుతాయని ఆ వర్గాలు తెలిపాయి. అదే రోజు ప్రధాని మోడీ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని మోడీ బీహార్‌లో కొన్ని వ్యవసాయ కార్యక్రమాలకు హాజరు కావలసి ఉంది. ఆయన పలు రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రారంభించవచ్చు.




# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# వనవర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

పోద్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

# సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

**• సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్**



**అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి19:** సైబర్ మోసాల నుంచి ప్రజలను కాపాడడం తమ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటీవలే రాష్ట్రంలో దేశంలో వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. చాలామంది అమాయకులు మోస పోతున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ కి 14 రాష్ట్రాల నుంచి స్టూడెంట్స్, నిపుణులు రావడం సంతోషంగా ఉందని డీజీపీ జితేందర్ తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ బాధ్యతాయుతంగా కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే సైబర్ నేరాల అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డిజిటల్ భద్రత, భవిష్యత్తుపై సైబర్ సెక్యూరిటీ షెల్డ్ మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని.. ప్రైవేట్ బ్యాంక్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్ ఏజెన్సీస్ టెలికం సిస్టం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటీపీ, ఇన్వెస్ట్మెంట్, బ్యాంక్ అకౌట్స్ హ్యాకింగ్, ఆ÷-లనైన్ ట్రజెక్షన్స్ ఫ్రెండ్స్, పేరుతో చాలా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు.

# లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

**• అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య**

**అక్షర వేదం/సూర్యాపేట,ఫిబ్రవరి19:** దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు.బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

# గండిపేట సమీపంలో కారు బీభత్సం

**అక్షర వేదం/సూర్యాపేట,ఫిబ్రవరి19:** హైదరాబాద్ నార్సింగి పరిధిలో కారు బీభత్సం సృష్టించింది. శంకర్‌పల్లి నుంచి నార్సింగి వస్తుండగా.. బుధవారం తెల్లవారుజామున గండిపేట్ సమీపంలో సీబీఐటీ కళాశాల వద్ద పిల్లర్‌ను ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్పందించిన స్థానికులు వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు. అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

# పగటి కలలుకంటున్న గులాబీ నేత

**• మళ్లీ అధికారంలోకి రావడం కల్ల**

**• విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి**



**అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి19:** మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

# సికింద్రాబాద్ పాస్‌పార్టు ఆఫీస్‌కు మాజీ సీఎం

**అక్షర వేదం/సూర్యాపేట,ఫిబ్రవరి19:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. బుధవారం ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి తన సతీమణితో కలిసి కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు వచ్చారు. తన పాస్‌పోర్టును రెన్యూవల్ చేసుకోనున్నట్లు తెలుస్తోంది. డిప్లమాటిక్ పాస్‌పోర్టును సబ్‌మిట్ చేసి సాధారణ పాస్‌పోర్టును తీసుకునేందుకు కేసీఆర్ పాస్‌పోర్టు కార్యాలయానికి వచ్చారని అధికార వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్‌తో పాటు సతీమణి, జోగినపల్లి సంతోష్ ఆఫీస్‌లోకి వెళ్లారు. దాదాపు అరగంట పాటు రెన్యూవల్ ప్రాసెస్ జరిగింది. పాస్‌పోర్టు రెన్యూవల్ అనంతరం కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు నుంచి నందినగర్‌లోని నివాసానికి బయలుదేరి వెళ్లారు. కాగా.. త్వరలో మాజీ సీఎం అమెరికాకు వెళ్తారనే ప్రచారం జోరుగా జరుగుతున్న వేళ కేసీఆర్ పాస్‌పోర్టు రెన్యూవల్ చేసుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. పాస్ట్‌పోర్టు తీసుకున్న తర్వాత నెలా, రెండు నెలల్లో అమెరికా ప్రయాణం ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు కానీ, సీఎం అవకముందు కూడా కేసీఆర్ అమెరికా గడప దొక్కిన దాఖలాలు లేవు. మనవడు హిమాన్షు అమెరికాలో ఉన్నతవిద్యాభ్యాసం అభ్యసిస్తున్న నేపథ్యంలో అక్కడకు వెళ్తారని, రెండు నెలల పాటు అక్కడే కేసీఆర్ ఉంటారనే ప్రచారం జరుగుతోంది.





## బిజెపి జిల్లా అధ్యక్షురాలుకి శుభాకాంక్షలు

**అక్షర వేదం/మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గా పార్టీ సీనియర్ నాయకురాలు చల్ల శ్రీలత రెడ్డి ఎన్నిక కావడంతో బుధవారం మఠంపల్లి మండలానికి చెందిన బి జె పి సీనియర్ నాయకులు శ్రీలత రెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు.ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం కోసం ఐక్యమత్యంగా కృషి చేయాలని త్వరలో తాను మండలాల పర్యటనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పతల్ల పుల్లయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు దుండిగల ఎల్లయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు సంపతి ఆదినారాయణ యాదవ్, మండల దళితమోర్చా అధ్యక్షులు ఆరాల సైదులు కలిశారు

## ఫర్నిచర్ షాప్ దగ్ధం పరిశీలించిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/వనపర్తి :** 22వ వార్డు బాలాజీ నగర్ కు చెందిన జీవన్ రావు ఫర్నిచర్ షాపు ప్రమాదవశాత్తు కాలిపోయింది స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి బుధవారం సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ ప్రమాదంలో షాప్ లో ఉన్న సోఫా సెట్లు, కుర్చీలు, తలుపులు, దర్వాజాలు, డ్రెస్సింగ్ టేబుల్లు, టేబుల్ల తో పాటు గృహోపకరణానికి సంబంధించిన కట్టె ఫర్నిచర్, టేకు కట్టే ఇలాంటివి పూర్తిగా కాలిపోయాయని దాదాపు 80 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు జీవన్ రావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితుడు మాట్లాడుతూ ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఇలాంటి అజ్జుయిర్ ఎప్పుడు వద్దని బాధితుడుని ఎమ్మెల్యే ఓదార్చారుకార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ సత్యం సాగర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, ఎల్ఐసి కృష్ణయ్య, బి కృష్ణ, నక్క రాములు, మధు గౌడ్ యాదగిరి వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ శ్రీరంగాపురం శ్రీహరి టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ ఖాన్ యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ ఎస్.కె ఆరిఫ్ ఇర్ఫాన్ అస్లాం వసీం కందికోట శ్రీను బషీర్ శ్రీకాంత్ హమీద్ గంధం సంగాకర గజ్జల విజయ్ శివ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్‌కు బేగంపేట కాంగ్రెస్ నాయకుల వినతి

**అక్షరవేదం/రామగిరి:** రామగిరి మండలం బేగంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి కోయా శ్రీహర్ష బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలెక్టర్ ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శివ,ముత్తె చంద్రమౌళి, ఇల్లందుల సంజీవ్,సింగరవేణ సాయిలు,రేగళ్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

- పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు,తోటకూర వజ్రేష్ యాదవ్
- పూర్ణకుంభం, మంగళ హారతులతో స్వాగతం పలికిన పూజారులు కేశవ్ నగర్ కాలనీవాసులు





**అక్షరవేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,ఫిబ్రవరి 19 :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని కేశవ నగర్ కాలనీలో శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం లో కాలనీ కమిటి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులు గా తెలంగాణ రాష్ట్ర మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మోత్కూర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు కమ్యూనిటీ సెంటర్

- రూ.కోటి 15లక్షల నిధులు మంజూరు
- నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి



**అక్షరవేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, ఉప్పల్,ఫిబ్రవరి 19:** ఉప్పల్ లో చిరు వ్యాపారుల కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటుకు రూ.కోటి 15 లక్షల నిధులను మంజూరు చేయించిన విషయం తెలిసిందే.ఉప్పల్ కూరగాయల మార్కెట్ లోబుధవారం రజితాపరమేశ్వర్ రెడ్డి కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ.చిరు వ్యాపారుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే ఉప్పల్ నియోజకవర్గం లోనూ అభివృద్ధి తో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**అక్షర వేదం/గద్వాల (ఫిబ్రవరి 19):** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధికికి సన్మానం



**అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 19:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షా కీర్ సిద్ధికినీ 12వ వార్డు రబ్బానీ పు ర కాలని వాసులు ఘనంగా సన్మా నించారు.కెనాల్ కట్టపై సీసీ రోడ్డు లేకపోవడంతో కాలని వాసులకు వ్యవసాయ పనులకు వెళ్లే వ్యవ సాయదారులకు వర్షాకాలంలో నీ రు నిలిచి ఇబ్బందులు ఏర్పడు తున్నాయని ఇబ్బందులను దృ ష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ కెనాల్ కట్టపై అయ్యప్ప దేవాలయం నుం డి రబ్బానీ పుర వరకు ఒక కోటి ప దకొండు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మం జూరు చేయించి రోడ్డు వేయించిన సందర్భంగా షాకీర్ సిద్ధికిని సన్మా నించినట్లు కాలని వాసుల తెలి పారు.కాలనీలో సీసీ రోడ్డు డ్రైనేజ్ లు లేకపోవడంతో వర్షాలు కురిసి నీళ్లు ఇండ్లలోకి వచ్చేవని వాటితో పాటు పాములు కప్పాల బెడద ఉండేదని రైతులు వ్యవసాయ ప నులకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీసీ రోడ్డు మురుగు కాలువ కల్వర్టు నిర్మాణం ద్వారా సమస్యలు తొలగిపోతా యని తమ కాలనీ సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబధిత అధికారు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్ రెడ్డి చందు హన్మంతు అనిత అప్సరి బే గం హసీనా సురేష్ సంగీత శాంత రాము లక్ష్మి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి



**అక్షరవేదం/రామగిరి:** బుధవారం జిల్లా కలెక్టర్ రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం, రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల,నాగేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడీ కేంద్రం, రామయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడి కేంద్రం,బేగంపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,తహసిల్దార్ కార్యాలయం,పన్నూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలను కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులకు అవసరమైన మేర వాటర్ హీటర్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం మూడు వైపుల కాంపౌండ్ వాల్ ఏర్పాటు,డ్యూయల్ డెస్క్ లకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని,ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమమైన బోధన పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు.రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి స్క్రిన్నింగ్ 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఎన్.సి.డి.సర్వే చేసిన ప్రతి ఒక్కరికి అబా నెంబర్ జెనరేట్ చేయాలని అన్నారు.మాతా శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిపేలా తల్లులను ప్రోత్సహించాలని, పిల్లలకు టీకాలు సరిగా అందులో ఉండేలా చూడాలని, ఆర్.బి.ఎస్.కే ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు సక్రమంగా జరపాలని,అనేమియా నిర్మూలనకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని,అనేమీయాతో బాధపడుతున్న వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. రామగిరి మండలం మేడిపల్లి గ్రామంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు జారీ చేసిన ప్రాథమిక భూసేకరణ నోటిఫికేషన్ సంబంధించి ఎంజాయ్మెంట్ సర్వే చేసి రికార్డ్ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.జాతీయ రహదారి పెండింగ్ ట్రెంచ్ కటింగ్ పూర్తి చేయాలని, ఎవరికైనా పేమెంట్స్ పెండింగ్ ఉంటే తక్షణమే పూర్తి చేయాలని అన్నారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్,తహసిల్దార్ సుమన్,ఎంపీడీవో శైలజా రాణి,ఎంఈఓ కొమురయ్య,ఎంపీ ఓ ఉమేష్,డాక్టర్ రవి సింగ్,డాక్టర్ ప్రవీణ్ కుమార్,సి.హెచ్.ఓ భరత్ కుమార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా రేండ్ల దంపతులు..

- ఆర్ఎస్కే ఆపన్నహస్తం ఆలోచన విధానం బేష్: ఎన్.ఎ.సి ఏ.డి రమేష్





**అక్షరవేదం/రామగిరి:** మహిళలు ఒకరి మీద ఆధార పడకుండా,వారు సొంతంగా ఆర్థికాభివృద్ధి మెరుగు పరచుకోవడానికి కల్వచర్ల గ్రామస్తులు రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఒక గొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో భాగంగా గ్రామంలోని 300 మంది మహిళలకు నాలుగు బ్యాచులుగా వేరుచేసి గత కొంతకాలంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి నిపుణురాళ్లతో శిక్షణ ఇప్పించారు.కావలసిన కత్తెరలు,జాకెట్ పీసులు, కుట్టడానికి సామాగ్రి,కుర్చీలు సొంత ఖర్చులతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని నడిపిస్తున్నారు. శిక్షణ పూర్తయిన మహిళలకు బుధవారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తున్నారు.ఈ ఒకరోజు శిక్షణ తీసుకొని సర్టిఫికెట్లు పొందడం కోసం ప్రతి ఒక్క మహిళ 1250/- రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది.300 మందికి కూడా రేండ్ల దంపతులే డబ్బులు చెల్లించి ఎన్.ఎ.సి సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందిస్తున్నారు.ప్రతిరోజు కూడా శిక్షణ తీసుకొని పరీక్షలు రాస్తున్న మహిళలకు ఆర్ ఎస్ కె ఆపన్న హస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజనం సదుపాయం కల్పించారు.ఈ క్రమంలో బుధవారం నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి రోజుకు 15 మంది చొప్పున 300 మందికి పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయనున్నారు.ఈ సందర్భంగా ఎన్.ఎ.సి ఏ.డి రమేష్ మాట్లాడుతూ...ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని,అందుకు ప్రతి ఒక్కరూ పక్కాగా కుట్టు మిషన్ శిక్షణ పొందాలని,శిక్షణ పొందిన అనంతరం మహిళలు స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్థానికంగా కుట్టుమిషన్ కు సంబంధించి ఒక కంపెనీని ఏర్పాటు చేసి అందులో శిక్షణ పొందిన మహిళలకు ఉద్యోగాలు కల్పించాలనే రేండ్ల శారద కుమారస్వామి దంపతుల ఆశయం గొప్ప ఆలోచన అన్నారు.ప్రతి ఒక్క మహిళా ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉండి స్వతహాగా ఎదగడం అనేది చాలా ముఖ్యమని అందుకు ప్రతి ఒక్క మహిళా కుట్టు మిషన్ శిక్షణను పూర్తి స్థాయిలో నేర్చుకొని స్వంతంగా ఉపాధి పొందుతూ... కుటుంబంలో సమాజంలో మంచి వ్యాపారులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం లో శిక్షణ తీసుకున్న మహిళలకు రోజుకు 15 మంది చొప్పున 300 మందికి పరీక్ష నిర్వహించి వాళ్లకి ఎన్.ఎ.సి ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్టిఫికెట్స్ ప్రతి మహిళకు కుట్టు మిషన్ కు సంబంధించి ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వ ,ప్రైవేటు కంపెనీల్లో, మహిళలు ఒక కార్పొరేట్ యూనిట్ ఏర్పాటు చేసుకొని స్వయంగా జీవనోపాధిని కల్పించుకోవడానికి,అంతేకాకుండా బ్యాంకు రుణాలు కూడా తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ఇలా వివిధ రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ కుట్టూ మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం శిక్షణ నిపుణులతో, మహిళలతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రేండ్ల శారదకుమారస్వామి దంపతులు, ఎన్.ఎ.సి ఇన్స్ట్రక్టర్ సవిత,లయన్స్ క్లబ్ పెద్దపల్లి మాజీ అధ్యక్షులు డా కే శ్రీనివాస్, శిక్షణ నిపుణురాలు శ్యామల స్వప్న, కే కవిత శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్



అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 19: మెట్ పల్లి డివిజన్ ప్రాంతాల్లో పలు దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను అదుపులోకి తీసుకున్నట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలి పారు. బుధవారం మెట్ పల్లి లో నిర్వహించిన విలేకరుల లో సీఐ మాట్లాడుతూ. నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన మిట్టపల్లి లక్ష్మ ణ్ ఏరవిఏ పుండలిక్ విజయ్ అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా మ హబూబ్ నగర్ ఉమ్మడి కరీం నగర్ నిజామాబాద్ జిల్లాలో తాళం వేసి న ఇళ్లను గుర్తించి ఇంట్లోనే బీరు వాలు పగలగొట్టి బంగారు వెండి ఆభరణాలు ఎత్తుకెల్లెవాడని దాదా పు 40 దొంగతనాల కేసులు ఉండ గా 28 కేసులు కోర్టులో పెండింగ్లో ఉండగా 12 కేసుల్లో కోర్టు జైలు శిక్ష విధించింది.అతను గత సంవ త్సరం డిసెంబర్ లో బైయిల్ పై వ చ్చిన అతను మారకపోవడం తో మళ్లీ దొంగతనం చేయాలని నిర్ణ యించుకుని 2025 జనవరి నెలలో జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండ లం లోని ముత్యం పేట్ సిర్పూర్ మరియు మేడిపల్లి మండలం ద మ్మన్నపేట గ్రామంలో పలు చోరీకి పాల్పడ్డాడు. మంగళవారం సా యంత్రం ముత్యంపేట చెరుకు ఫ్యా క్టరీ సమీపంలో వాహన తనిఖీల లోభాగంగా నిందితునీ అదుపులో కి తీసుకున్నట్లు తెలిపారు. నింది తుని విచారించగా 103 గ్రాముల బంగారు 125 గ్రాముల వెండి ద్వి చక్ర వాహనం స్వాధీనం పరుచు కున్నమని వాటి విలువ సుమారు 11 లక్షల రూపాయల వరకు ఉం టుందని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించానున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ అంతర్ జిల్లా దొంగను చాకచక్యంగా పట్టుకున్న మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని మల్లాపూర్ ఎస్సై కే రాజు మరి యు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిఎస్పి రాములు ప్రత్యేకంగా అభినందించారు.

# హిందూ-ముస్లిం ఐక్యతకు పిలు పునిచ్చిన యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్



అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 19: మహారాష్ట్ర వీరపుత్రుడు ధర్మనిర పేక్ష పాలకుడు ఛత్రపతి శివాజీ మ హారాజ్ జయంతి సందర్భంగా యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కా ర్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు సంఘాల నాయకులు యు వత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నా రు.ఈ సందర్భంగా యునైటెడ్ ము స్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహ మ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ నిజమైన ధర్మ నిరపేక్ష పాలకుడు.ఆయన పాలన లో ముస్లింలకు సమాన స్థానం ల భించింది.ముస్లిం సైనికులు అధికా రులు శివాజీ పాలనలో కీలక భూ మిక పోషించారు అని అన్నారు.ముజాహిద్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మసీదులకు ఎలాంటి నష్టం కలిగించలేదు ఖురాన్‌ను గౌ రవించారు.ఆయన సైన్యంలో సిద్ధీ ఇబ్రాహీం దౌలత్ ఖాన్ మదారి మె హతర్ వంటి ముస్లిం అధికారులకు ఉన్నత స్థానం ఇచ్చారు. ముస్లిం మహిళలకు పూర్తి రక్షణ కల్పించి వారిపై అన్యాయం జరగకుండా ని షేధాజ్ఞలు అమలు చేశారు అని వివరించారు.అలాగే శివాజీ మహా రాజ్ హిందూ-ముస్లిం ఐక్యతకు గొ ప్ప ఉదాహరణ.ఆయన యుద్ధాలు మతాల మధ్య ఘర్షణ కోసం కాద ని, అన్యాయాన్ని ఎదుర్కొనే ఉద్దే శ్యంతో జరిగాయని స్పష్టం చేశారు.శివాజీ భవానిదేవి భక్తుడు మాత్ర మే కాకుండా అన్ని మతాలను స మానంగా చూసేవాడు.ఆయన కాలంలో హిందువుల ఆలయాల తో పాటు మసీదులు కూడా నిర్మిం చబడ్డాయి.శివాజీ సైన్యంలో ము స్లింలు కీలక బాధ్యతలు నిర్వహిం చారు. ఆయుధ విభాగానికి హైదర్ అలీనావికాదళానికి ఇబ్రహీం ఖాన్ మందుగుండు విభాగానికి సిద్ది ఇ బ్రాహీం బాధ్యతలు నిర్వర్తించారు. శివాజీ సర్వసైన్యాధ్యక్షుడు దౌలత్ ఖాన్ అంగరక్షకుల్లో ముఖ్యుడు మ దానీ మెహర్ కూడా ముస్లింలే ఇ లాంటి ఉదాహరణలు శివాజీ మ హారాజ్ మతసామరస్యానికి నిల యమని నిరూపిస్తాయి అని ము జాహిద్ పేర్కొన్నారు.అదేవిధంగా ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ పేట భాస్కర్ మాట్లా డుతూమతాల మధ్య చిచ్చు పెట్టా లని చూస్తున్న శక్తులను ఖండిం చాలి. శివాజీ మహారాజ్ మార్గంలో నడిచి హిందూ-ముస్లిం ఐక్యతను కాపాడాలి అంటూ ఆయన పిలు పునిచ్చారు సి పిఐ నాయకులు చేన్న విశ్వనాథం నజీర్ ఖాన్ మహమ్మద్ నసీర్ యూనుస్ ఖాన్ షేక్ వాజిద్ హిం దూ-ముస్లింలు కలసిహిందూ- ము స్లిం ఐక్యత జిందాబాద్!" అంటూ నినాదాలు చేశారు. చివరగా "ఛత్ర పతి శివాజీ మహారాజ్ అమర్ ర హె!" అనే నినాదాలతో ముగిసింది.

# ఎన్నికలకు ముందు ప్రజల ముందు కన్నీళ్లు..?

**● నేడు ప్రజలకు కన్నీళ్లు..! ● ప్రజలను గోసపెట్టుకున్న ఏ నాయకుడు మనుగడ సాధించలేదు... ● అభివృద్ధి అంటే కూల్చడమేనా ప్రజా మన్ననలు పొందాలి.. ప్రజా కన్నీళ్లు కాదు... బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి**

అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 19: గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలో ప్రజలు, రైతులు, కార్మికులు, వ్యాపారులు తీవ్ర ఆందోళన, భయాందోళనలో కన్నీటి పర్యంతం అవుతున్నారని, ప్రజా పాలన అంటే ప్రజలను కన్నీళ్లు పెట్టించడమేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచిన ఎక్కడ తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదని అన్నారు. అభివృద్ధి అంటూ రామగుండంలో ఇళ్లు, కూల్చివేస్తున్నారని వ్యాపారులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని ప్రజలతో మాట్లాడకుండా కూల్చివేయడం ఎవరు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తామని బెదిరించడం ప్రజాపాలన అంటారా అని హరి ప్రశ్నించారు. మట్టి ఇసుక బూడిద కోట్ల రూపాయల వ్యవహారం దందా నడుస్తుందని ఓసిపి5 లో స్థానికత ఏమైందని ప్రశ్నించారు. ఆర్ఎఫ్సిఎల్ ఉద్యోగ బాధితులకు న్యాయం ఎంతవరకు వచ్చిందని, బూడిద తరలింపులో స్థానిక లారీలకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు గోదావరిఖని ఉద్యమాలకు, రాజకీయచైతన్యానికి అగ్రభాగాన నిలుస్తుందని అన్నారు. ఇక్కడి ప్రశాంత వాతావరణాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలుషితం చేయడం సరికాదని అభివృద్ధికి అందరూ సహకరిస్తారని బెదిరింపులు మాని ప్రజా సంక్షేమం అభివృద్ధి పై ప్రత్యేక చొరవ తీసుకుని, సమిష్టిగా ప్రజల అభిప్రాయాలతో నగర అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఎనిమిదవకాలనీలో శివాజీ జయంతి శోభాయాత్ర





అక్షరవేదం/8ఇంక్లైన్ కాలనీ: బుధవారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి వేడుకలను రామంచ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమం హనుమాన్ నగర్ లోని హనుమాన్ టెంపుల్ నుండి ఎనిమిదవ కాలనీ పూర్వీదుల గుండా శోభాయాత్ర శోభానయంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. పలువురు వక్తలు మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ యొక్క జీవిత చరిత్రను వివరించడం జరిగింది. శివాజీ అడుగుజాడల్లో నడవాలని ప్రతి ఒక్క యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన మహా గొప్ప యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ అధ్యక్షులు తిరుపతి,తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్,వైకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండే సురేష్ కుమార్,ఆకుల సాయి కుమార్,జితేంద్ర,నవీన్,సందీప్, కిరణ్ తేజ, ప్రవీణ్ అనిల్,శీను రవికుమార్,శివ,హిందూ అనుబంధ సంస్థ నాయకులు మరియు యువత పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఆర్టీవో ఆఫీస్ ను విజిట్ చేసిన జిల్లా ఆర్టిఏ నాన్ అఫీషియల్ మెంబర్ మంథని సురేష్



అక్షర వేదం/మంథని: బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా ఆర్టీవో ఆఫీస్ ను విజిట్ చేసి ఆర్టీవో రంగారావును,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లను,స్టాప్ ను పెద్దపెల్లి జిల్లా ఆర్టిఏ నెంబర్ మంథని సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడడం జరిగింది.వారి సమస్యలను కూడా తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ఆర్టీవో ఆఫీస్ స్థల సేకరణకు 7ఎకరాల అవసరం ఉంది.అందుకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి, శాసనసభ్యుల దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయడం జరుగుతుందని వారు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రజల్లో రవాణా శాఖ పై అవేర్నెస్ కార్యక్రమాలు,ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములు చేసి స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా మాట్లాడిన ఆర్టీఏ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి నాతో పాటు హాజరైన శ్రావణ్, నాగరాజు,సందీప్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఛత్రపతి శివాజీ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి: ఎమ్మెల్యే

**- ఖనిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు**



అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 19: గోదావరిఖని లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శివాజీ మహారాజ్ 395వ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ హజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు మాత్రమే కాకుండా, సమతా రాజ్య స్థాపనకు పాటుపడిన మహానేత అని అన్నారు. యువత శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సంగీత్, డాన్స్, శోభాయాత్ర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో శివాజీ మహారాజ్ 395వ జయంతి

అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 19: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం, గోదావరిఖని లో చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఏ కరీం , శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ లు మాట్లాడుతూ, భారతదేశ సమతా రాజ్యం కోసం పాటుపడ్డ గొప్ప పరాక్రమ వంతుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. అన గారిన వర్గాలలో జన్మించిన శివాజీ మహారాజ్ చిన్నతనం నుండే తన జీవితమంతా ప్రజల కోసమే పాటుపడ్డారన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపుని చ్చారు. కొంకటి లక్ష్మణ్, మిట్టపల్లి రాజేంద్రకుమార్, మంతెన లింగయ్య, ఇరుగురాళ్ల కృష్ణయ్య, ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, దుబాసి బొందయ్య, కలువల రాజేశం, కనుకుంట్ల సమ్మయ్య, ఈర్ల శ్రీనివాస్, గణేష్, రవి, బాదే వెంకటేష్, తిరుపతి, మంతెన రాజేష్, అరుకుల సాయి ప్రసాద్, బొచ్చు శంకర్, ఎం చంద్రశేఖర్, కే రవి మధునయ్య గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ మేయర్ అజయ్ యాదవ్

**- మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్**



అక్షరవేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,ఫిబ్రవరి 19: బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బుధవారం నాడు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు ఇతర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్ళినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, వ్యవసాయ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను సంప్రదించి పత్తి కొనుగోలు ప్రారంభించాల్సిందిగా ఆదేశం

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**



అక్షరవేదం/పెద్దపల్లి: ఎంపీ వంశీ కృష్ణ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ను కలసి పత్తి కొనుగోలు సమస్య గురించి చర్చించారు.ఈ సమావేశం తర్వాత, కిషన్ రెడ్డి వెంటనే కేంద్ర వ్యవసాయ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను సంప్రదించారు,ఆయన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్‌ను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించి, పత్తి కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా సూచించారు. ఎంపీ వంశీ కృష్ణ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, న్యాయమైన ధరలు, సమయానికి కొనుగోలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నొక్కి చెప్పారు .రైతులకు న్యాయం జరిగేలా,పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభి ంచేందుకుతనవంతుకృషిని కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 19: భారత దేశాన హిందూ సామ్రా జ్యన్ని నెలకొల్పిన వీరుడు భరత మాత ముద్దు బిడ్డ స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన ఛ త్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పూల మాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి రేగుంటలో ఘ నంగా నిర్వహించారు ఈ కార్యక్ర మంలో హిందూ బంధువులు ప్రజ లు పాల్గొన్నారు

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణ హత్య

అక్షర వేదం/భూపాల్ పల్లి: బుధవారం రోజున రాత్రి భూపాలపల్లిలోని రెడ్డి కాలనీ వద్ద 15 వార్డు కౌన్సిలర్ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి పై గుర్తుతెలియని దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేసిన ఘటన ఆ ప్రాంతవాసులను భయభ్రాంతులకు గురి చేసింది. అగంతకులు చేసినదాడిలో ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోవడం జరిగింది. పోలీ సులుసంఘటనస్థలాన్ని చేరుకొని ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు..





# ఆల్ట్రా బైట్ సిమెంట్స్ నిర్మాణానికి భూమి పూజ

**అక్షర వేదం/మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెంలోని లలిత సిమెంట్స్ కర్మాగారం నిర్మాణ దశలో నిలిచి పోవడంతో ఆయొక్క కర్మాగారాన్ని బ్యాంకర్లు వేలం పాట నిరహించడం జరిగింది. వేలం లో అల్ట్రా బైట్ సిమెంట్స్ వారు లలిత సిమెంట్స్ ను దక్కించుకున్నారు. ఈమేరకు సంస్థ చైర్మన్ నన్నూరి జయరాం, ఎం డి దీక్షిత్ బాబులు బుధవారం భూమి పూజనిర్వహించారు. ఈకార్యక్రమంలో మంజునాధ్ శ్రీనివాస్, పందిరి పుల్లారెడ్డి, వై. శ్రీనివాస్ రెడ్డి(వై ఎస్ ఆర్ )పి ఏ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాఖం నరసింహారావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మాతంగి జోజి, మాజీ ఎం పి టి సి మేడి సామెలు, అమరారపు ప్రవీణ్, జాన్ బాబా, పల్లెగుంత దస్తగిరి, నాయుడు అంజినేయులు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి

**అక్షర వేదం/హనుమకొండ, ఫిబ్రవరి 19:** కాజీపేట మండల 45 డివిజన్ పరిధిలో ఉన్న కుమ్మరిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్మెట రాజు నర్మెట కృష్ణవేణి (మహిళా అధ్యక్షురాలు) అత్తమ్మ అయిన నర్మెట బుచ్చమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్య బారిన పడి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకొని, బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, భరోసానిచ్చి, ఆర్థిక సాయం అందించారు. కర్ర హరీష్ రెడ్డి వెంట కుమ్మరిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు మాతంగి రవి, సీనియర్ నాయకులు దామెరుప్పుల సాంబయ్య, ప్రణయ్, కృష్ణ హరీష్‌లు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**అక్షర వేదం/హనుమకొండ, ఫిబ్రవరి 19 :** 27న జరగనున్న వరంగల్, నల్గొండ, ఖమ్మం, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా.., సుబేదారి లా కాలేజీలో ఉన్న పోలింగ్ సెంటర్ ను సుబేదారి సీఐ సత్యనారాయణ రెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించారు. బుధవారం ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకో కుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నామని సీఐ తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు జాతర ఆహ్వాన పత్రిక అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

**అక్షర వేదం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు. రామచంద్రపురం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఆహ్వాన పత్రికను మాజీ మంత్రికి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, రామచంద్రపురం కురుమ సంఘం అధ్యక్షులు తొంట నరసింహ, ఒగ్గు రవి, క్రాంతి కిరణ్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమ,రాణా ప్రతాప్ రెడ్డిని గరికపాటి మోహన్ రావు పరామర్శ

**అక్షర వేదం/నర్సంపేట ఫిబ్రవరి 19:** బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి మరియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి గోగుల జయశ్రీ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సంపేటలోని వారి స్వగృహానికి వెళ్లి జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు వారి వెంట బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపెల్లి నరసింహరములు, జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్, ఆబోతు రాజు యాదవ్, బాదం రంజిత్, యువ మోర్చ నాయకులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సన్నిహితులు నియోజకవర్గ నాయకులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీలత రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బొమ్మన బోయిన వెంకట శివ మఠంపల్లి మండల బిజెపి అధ్యక్షులు



**అక్షర వేదం/మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షురాలు గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకురాలు చల్ల శ్రీలత రెడ్డి ఎన్నిక కావడంతో బుధవారం మఠంపల్లి మండల బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన బోయిన శివ ఆధ్వర్యంలో.... బి జె పి సీనియర్ నాయకులు , సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం కోసం ఐక్యమత్యంగా కృషి చేయాలని త్వరలో తాను మండలాల పర్యటనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగు నాయక్, తుంగం వీరయ్య, గుండెపంగు కొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఓబి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు జేఏసీ సంపూర్ణ మద్దతు



**అక్షర వేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 19:** రామగుండం రీజియన్ 1,2,3, డివిజన్లో ని ఓబి కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలిపింది. గోదావరిఖనిలో కార్మిక సంఘాల జేఏసీ బుధవారం కే.విశ్వనాథ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి,టి యు సి ఐ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, టి ఎస్ ఎం సి డబ్ల్యూ యూ, ప్రధాన కార్యదర్శి సంఘం రాజు, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్, ఏఐఎఫ్ టు యు రామగుండం కార్యదర్శి బి యాకయ్య, కార్మిక సంఘ నేతలు, శనిగల శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్ లు హాజరై సమ్మెను సమీక్షించారు. కార్మికులు చేస్తున్న స్వచ్ఛంద సమ్మె పట్ల ప్రభుత్వం, శాసనసభ్యులు ప్రత్యక్షంగా పరోక్షంగా నాయకత్వం వహించి కార్మికుల వేతనాలు పెంపుదల గురించి చేస్తున్న కృషి అభినందనయం అని అన్నారు. కోల్ ఇండియా వేతనాలు లేదా హై పవర్ వేతనాలు అమలు అయ్యే విధంగా కృషి చేయాలని అదేవిధంగా కార్మిక సంఘాలు కార్మికుల పక్షాన వారు చేస్తున్న న్యాయమైన పోరాటాన్నికొనసాగించాలని పిలుపునిచ్చారు.

# మంథనిలో మృతదేహం కలకలం



**అక్షర వేదం/మంథని:** మంథని పట్టణంలోని పోచమ్మ వాడ సమీపాన గల కాలువలో మృత దేహంకు సంబంధించిన వివరాలు మంథని ఎస్.ఐ.డి రమేష్ తెలిపిన సమాచారం ప్రకారం..మంచిర్యాల జిల్లా ఏఎస్ఆర్ నగర్ కు చెందిన తిప్పని శంకరయ్య 80 సం"రాలు అతను మద్యానికి బానిసై ఇంట్లో నుండి వెళ్లిపోయే అలవాటు వుంది. అలా బయటికి వెళ్లిపోయి రెండు,మూడు రోజులకి వచ్చేవాడు. కాని పదిహేను రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వచ్చి తిరిగి రాకపోవడంతో అతని కుమారుడు తిప్పని లక్ష్మణ్ నస్పూర్ పోలీస్ స్టేషనులో సమాచారం అందించగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బుధవారం రోజున మంథని పట్టణ పోచమ్మ వాడ వాసి బిరుదు సతీష్ రోజువారి తన పొలం పనుల నిమిత్తం వెళ్తుండగా పక్కనే ఉన్నా కెనాల్ లో మృతదేహం పడి ఉండడం గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృతుడి బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారి కుటుంబ సభ్యులు వచ్చి తన తండ్రి శవంగా గుర్తించారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసినట్లుగా మంథని ఎస్ ఐ తెలిపారు.

# సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి: డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

**అక్షర వేదం/నర్సంపేట, ఫిబ్రవరి 19:** ఆర్టీసి నర్సంపేట డిపో సిబ్బంది ప్రయాణికులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థకు ఆధాయాన్ని సమాకుర్చడానికి కృషి చేయాలనీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అన్నారు. ఎండీ సజ్జనార్ ఆదేశాలమేరకు నర్సంపేట డిపో లో ఫవర్ అనే శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి ఉద్యోగులకు పలుసూచనలు చేసారు. ఈ తరగతులను పర్యవేక్షణ చేసిన వరంగల్ రిజియన్ డిప్యూటీ ఆర్యం (ఈ )కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ ప్రయాణికులకు సేవలు అందించేందుకు కండక్టర్లు, డ్రైవర్లు అందుబాటులో ఉండాలని మరియు ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మహాలక్ష్మి పథకం విజయవంతంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , యంఎఫ్ ప్రభాకర్ , ఎస్డిఐ వెంకటేశ్వర్లు, సేఫ్టీ వార్డెన్ బాబు, ఏడిసి మల్లికార్జున్ మరియు డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అలరించిన సింగరేణి విద్యార్థుల వార్షికోత్సవ వేడుక..!

**• విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి: అనిత లలిత్ కుమార్**





**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 19:** గోదావరిఖని సెక్టర్.2 సింగరేణి ఉన్నత పాఠశాల 49వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు డి. అనిత లలిత్ కుమార్, కొత్తగూడెం కార్పొరేట్ ఎడ్యుకేషన్ సెక్రటరీ శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. సింగరేణి ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యను అతి తక్కువ ఫీజుతో అందిస్తున్నామని, ఈ అవకాశాల్ని స్థానిక ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. అలాగే విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, సింగరేణి యాజమాన్యం కు మంచిపేరు తీసుకొని రావాలని సూచించారు. క్రీడాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకర్శించాయి. డిజియం (పర్సనల్) పాఠశాల కరస్పాండెంట్ కిరణ్ బాబు, శ్రీదేవి శ్రీనివాస్, చిలుక లక్ష్మి లేడీస్ క్లబ్ సెక్రటరీ మరియు టీచర్స్ స్వర్ణలత, రాధిక, శ్రీలత, సుజాత, శశికళ, హెప్సిబా, కుమార స్వామీ, శ్రీనివాస్ పూర్ణచందర్, రేష్మ , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గోన్నారు.

# పిల్లల డాక్టర్‌ను వెంటనే నియమించాలి: టిబిజికెఎస్



**అక్షర వేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 19:** తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆర్జీ1 వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఏసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్ ను కలిశారు. గోదావరిఖని హాస్పిటల్లో పీడియాట్రిక్( పిల్లల వైద్యులు) లేనందున సింగరేణి ఉద్యోగుల పిల్లల అనారోగ్య సమస్యలపై నిత్యం వందలాదిమంది చికిత్స కోసం వస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో ఆసుపత్రిలో ఇద్దరు పిల్లల వైద్యులు 24 గంటలు వైద్య సేవలు అందించాల్సి ఉండగా ఏరియా హాస్పిటల్ నందు ఒక్కరు కూడా అందుబాటులో లేరన్నారు. పిల్లలకు సంబంధించిన ప్రత్యేక అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సింగరేణి ఏరియా గోదావరిఖనిలో ఇద్దరు పిల్లల డాక్టర్ వెంటనే నియమించాలని కోరారు. అదేవిధంగా సింగరేణి ఏరియా హాస్పిటల్ నందు అనేక సింగరేణి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై అదేవిధంగా రోగులకు సంబంధించిన సమస్యలపై అక్కడ ఉన్న సమస్యలపై విన్నవించేందుకు టీబీజీకేస్ ప్రతినిధిగా ఫిట్ సెక్రటరీగా ఎండి అప్సర్ పాషను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మాధస్ రామ్మూర్తి, చెల్పూరి సతీష్ , దూట శేషగిరి, కొండ అంజయ్య, సిహెచ్ శ్రీనివాస్, జనగామ మల్లేష్ , వాసర్ల జోసెఫ్, బొగ్గుల సాయి కృష్ణ, పుప్పాల రవీందర్, మహేందర్ రెడ్డి, మురళి, టీబీజీకే ఎస్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లో యూత్ కాంగ్రెస్ కీలకం

**• నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్**

**అక్షర వేదం/నర్సంపేట, ఫిబ్రవరి 19:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 16నుండి 18 వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్ లో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నాకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించి, మూడు రోజుల పాటు హైదరాబాదులో జరిగిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన జనహృదయనేత నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి కి నా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారేనని శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మాట్లాడిన మాటలని ఆయన గుర్తు చేశారు, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి దివెది జీ, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాలీద్ అహ్మద్ జీ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్, యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులను, తీసుకోవడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు.



# సామాజిక న్యాయమే ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు

**● భవిష్యత్తు అంతా నిరుద్యోగులు ● పట్టపద్రుల సంక్షేమమే ● తెలంగాణలో సువర్ణాక్షరాలతో కుల గణన ● పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్**



అక్షర వేదం/కరీంనగర్,ఫిబ్రవరి19: కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి (విఎన్ఆర్) గెలుపు సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తికి విజయమని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అన్నారు. కరీంనగర్లోని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో సువర్ణాక్షరాలతో మేమెంతో మాకు అంత అనే కుల గణన కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆచరణలోకి తెచ్చి ముస్లిం రిజర్వేషన్ కు చట్టబద్ధత తీసుకొచ్చిందన్నారు. 29 రాష్ట్రాల్లో చారిత్రాత్మక ఘనత సాధించింది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమే నన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం గత ఎన్నికల్లో నిరుద్యోగులు యువత విద్యార్థులతో కలిసి 90 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర చేపట్టగా అన్ని వర్గాల ప్రజలు స్వాగతించి జేజేలు కొట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను పూర్తిగా ప్రక్షాళన చేయడం జరిగిందన్నారు. 11,000 పైచిలుకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. లీకేజీ ప్యాకేజీల కమిషన్ ను తీసివేసి కొత్త కమిటీ వేయడం జరిగిందన్నారు. త్వరలో గ్రూప్స్ ఫలితాలు వెలువడనున్నాయని, ఇది నిరుద్యోగుల ఉద్యోగుల ప్రజాస్వామ్య ప్రభుత్వమని పేర్కొన్నారు. తెలంగాణలో సామాజిక స్వేచ్ఛ స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో విశ్వాసము ఉండని వారు ప్రజల్లో ఉండకుండా కనుమరుగవుతారని, ఆ కోవలోనే టీఆర్ఎస్ అధినేత కేసిఆర్ శకం ముగిసింది అన్నారు. తెలంగాణ పోరాట లక్ష్యాన్ని, మరో వీరుల ఆకాంక్షలను ఆయన విస్మరించారన్నారు. టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా తెలంగాణ కన్నతల్లినే మార్చాడన్నారు. నిరుద్యోగులు, మేధావులు, పట్టభద్రులు, ప్రజాస్వామ్య వాదులు కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట శ్రీకృష్ణ, అజీబ్ తదితరులున్నారు.

## వివిధ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి





అక్షర వేదం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19: సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ పట్టణంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, సంగమేశ్వర్, సదాశివపేట్ మండల అధ్యక్షులు ఆదిత్య, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్, మాజీ అధ్యక్షులు, శ్రీనివాస్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**ఎమ్ఆర్ఎఫ్ ఉద్యోగు లకు పరామర్శ.** సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండల పరిధిలోని **ఎమ్ ఆర్ ఎఫ్**అంకెన్ పల్లి ప్లాంట్ లో దాదాపు 300 మంది ఉద్యోగులను యాజమాన్యం అన్యాయంగా తొలగించడం చాలా బాధాకరం అని అన్నారు. యాజమాన్యం ఉద్యోగుల కుటుంబాలను రోడ్డున పడెయ్యడం దారుణం. తొలగించబడిన ఉద్యోగులను కలిసి నా సంపూర్ణ మద్దతు తెలియజేయడమైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, మండల అధ్యక్షులు ఆదిత్య , మాజీ టౌన్ అధ్యక్షులు మరియు బిజెపి, బిజెవైయం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అమీన్ పూర్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఇవాళ నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, పట్టణ అధ్యక్షులు అనిల్ చారి, అగరెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్**



అక్షర వేదం/నర్సంపేట, ఫిబ్రవరి 19: వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నర్సంపేట మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల నుండి బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి లు అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ ను హారతితో ఆహ్వానించగా బీసీ సంఘాల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ నర్సంపేట మండల వ్యాప్తంగా ఉన్న అన్ని హైస్కూల్లు, జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి అక్కడ ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి మొదటి సారి జరుగుతున్న ఈ ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నన్ను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బి.శ్యామ్ కుమార్ యాదవ్, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి మరుపల వీరస్వామి, జిల్లా నాయకులు నీలారపు నరేందర్, సాంబరాతి మల్లేశం, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, గ్రామ అధ్యక్షురాలు ముంజలక్ష్మి, నల్లబెల్లి మండల నాయకులు నీల సుధాకర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్, కొడకండ్ల శ్యామ్, రాజు, ముకేష్, మోయిద్,తదితరులు పాల్గొన్నారు



## స్కూల్స్, బ్యాంక్, హాస్పిటల్స్ వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మీ ఓటు వేసి గెలిపించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్...



అక్షర వేదం/కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 19: ఈరోజు కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ పట్ట భద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డిని ఈనెల 27 వ తేదీ నాడు ఉదయం 8 నుండి సాయంత్రం 3 వరకు జరుగబోయే ఎన్నికలలో సీరియల్ నెం 2 మొదటి 1 ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని వాణి నికేతన్ స్కూల్, కేకే స్కూల్, గాయత్రి బ్యాంక్, హాస్పిటల్స్ డా,, ల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి మీ ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ నుండి నేహాల్ అహ్మద్, లేయిక్, ఖాద్రీ, ముస్తాక్ అహ్మద్, మొహమ్మద్ కలిముద్దీన్, ఆరిఫ్ ఖాన్, కె రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను బిఆర్ఎస్ మండల నాయకుల పరామర్శ



అక్షర వేదం/ఖానాపురం, ఫిబ్రవరి 19 : ఖానాపురం మండలంలోని వేపచెట్టు తండా గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు బానోత్ రాజు మృతి చెందగా మృతదేహానికి నివాళులు అర్పించి,మృతిని కుటుంబ సభ్యులు కానిస్టేబుళ్లు బానోత్ యాకు,బానోత్ సంపత్, కరెంటు ఆపరేటర్ బానోత్ వెంకన్న ను పరామర్శించారు. ఖానాపురం గ్రామ వాస్తవ్యులు వేములపల్లి వెంకటేశ్వరరావు మృతిచెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఖానాపురం గ్రామ వాస్తవ్యులు,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మేరుగు శ్రీనివాస్ గౌడ్ మృతిచెందగా నివాళులర్పించి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ వేప చెట్టు తండా మాజీ సర్పంచ్ భూక్య పద్మావతి ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ , పార్టీ నాయకులు గుగులోతు బాలు నాయక్, బోడ పూలు నాయక్,మఠ్రి రామస్వామి,వల్లెపు శ్రీనివాస్, గంగాపురం రాజు,వడ్డె రాజశేఖర్, తేజావత్ రెడ్డి, భానోత్ బిక్షపతి,రాజు,లక్ష్మన్, భానోత్ విజయ్, హేమ, సంతోష్,రమేష్

## హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశం

**● కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



అక్షర వేదం/కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19: హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. హిందూ రాజ్య స్థాపన కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం జీవితాంతం పాటుపడిన మహనీయుడు శివాజీ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి కరీంనగర్ లోని తన కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డితో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జీవితం నుండి మనం స్ఫూర్తి పొందాల్సిన ప్రధాన అంశం హిందూ ఐక్యత. హిందువులందరూ సంఘటితంగా లేకపోతే ఎట్లాంటి ప్రమాదాలు వస్తాయనేది ఆ రోజే శివాజీ చెప్పిండు. హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు ఆనాటి నుండి ఈనాటి దాకా జరుగుతూనే ఉన్నయ్. శివాజీ మహారాజ్ చరిత్ర మీ అందరికీ తెలుసు. శివాజీ మహారాజ్ అందరిలాంటి మామూలు రాజు కాదు. అందరి రాజవంశీయుల్లాగే వారసత్వంతో సింహాసనం మీద కూర్చోలేదు. మొఘల్స్ చక్రవర్తులు ఆనాడు మత దురహంకారంతో భరతమాత మీద, హిందూ ధర్మం మీద దాడులు చేస్తుంటే ఎదిరించిన వీరుడు శివాజీ తల్లి జిజియా బాయి, గురువు బాటలో నడిచిన శివాజీ హిందూ ధర్మ రక్షణ కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారు. తన 17వ ఏటనే యుద్ధ భూమిలోకి అడుగుపెట్టి శత్రువులను చీల్చి చెండాడిన యోధుడు. ఔరంగజేబుకు చుక్కలు చూపించి హిందూ రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు. శివాజీ మహారాజ్ చరిత్ర నుండి నేటి తరం స్ఫూర్తి పొందాల్సిన అంశాలెన్నో ఉన్నాయి. శివాజీ మహారాజ్ స్ఫూర్తితో మనమంతా ఐక్యంగా ఉండాలె. హిందువులంతా ఐక్యంగా ఉండటమే శివాజీ మహారాజ్ కు నిజమైన నివాళి.**జబ్బాపూర్ ఘటనపట్ల బండి సంజయ్ దిగ్భ్రాంతి** వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జెండా ఎగరేస్తుండగా అనుకోకుండా కరెంట్ వైర్లను తాకి నిప్పు రవ్వలు చెలరేగడడంతో ప్రశాంత్ అనే యువకుడు మరణించడంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు.



## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

అక్షర వేదం/గంగాధర ఫిబ్రవరి 19 : కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో హిందువుల ఆరాధ్య దైవం హిందూ సామ్రాజ్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మరాఠా యోధుడు ఓటమి ఎరుగని ధీరుడు కాషాయ దళపతి శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో గ్రామ, మండల హిందూ సంస్థల ప్రతినిధులతో కలిసి శివాజీ విగ్రహానికి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి శ్రీరామ్ మధుకర్,హర్ష రాజు,సదాల భాస్కర్,గుంటి సంజీవ్,శ్రీపతి రాజేంద్రప్రసాద్,పెంచాల చందు, కోలా అశోక్ వాడ్నాల రాజు మిట్ట మధు రేండ్ల శ్రీనివాస్ జంగిలి మహేందర్,మోతే శ్రీహరి రెడ్డి గుండా సందీప్,బైరి ప్రభాకర్ రెడ్డి, కొక్కుల సుధాకర్, తూము రాజు, గుండా అఖిల్,తాళ్ల రాజశేఖర్, మాదం శంకర్,కొప్పుల రాజశేఖర్, నరాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన రైతు రాజు శివాజీ మహారాజు



అక్షర వేదం/ముంబై ఫిబ్రవరి 19 : ముంబై పశ్చిమ విలేపార్లేలోని నాకా వద్ద మజ్దూర్ మజ్దూర్ భాయ్ భాయ్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం శివాజీ మహారాజ్ గారి 395వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆరంభంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాయకులు భీంరత్న మాలజీ ఛత్రపతి పై పోవాడ (పద్యం) వినిపించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు చౌవల్ రమేష్ మాట్లాడుతూ రాజే శివాజీ కాలంలో తామందరం వ్యవసాయ రంగంలో ఉన్నమన్న విషయాన్ని మరిచి పోవద్దన్నారు. ఐతే ఆ సమయంలో ఛత్రపతి తన పాలనలో అనగా 1642 నుంచి 1680వరకు అనేక రైతు అనుకూల విధానాలను అమలు చేశారన్నారు. కొత్త భూ రెవెన్యూ వ్యవస్థను ప్రవేశ పెట్టారు. రెవిన్యూ అధికారుల అణచివేత నుంచి సామాన్య బహుజన రైతులను రక్షించారు. పంటలకు చెరువుల నుంచి కాలువలు, నేటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి చేసిన ఘనత మహారాజ్ దేనని కొనియాడారు. అందుకే మహారాష్ట్రలో "రయతే చే రాజే " అంటూ శివాజీ మహారాజ్ ను కొలుస్తారు కొనియాడుతారు కిర్తిస్తారని అందుకే ఆయన దేశానికి నిజమైన రైతు రాజు అని రమేష్ పేర్కొన్నారు. ఈ జయంతిలో చౌవల్ సరిత, లక్ష్మీప్రియ చౌవల్, బాబు బందేల, అరేలి చంద్రయ్య, శ్రీరాం కాశయ్య, ఇందారపు శ్రీనివాస్ బెస్త, వర్ధవెల్లి రమేష్ రజక, రాంజీ నౌగడే, జంగా వీణయ్య, ముకేష్ కుమార్, నర్సింగ్ సేతి,విజయ్ గౌరి, నరపాక లక్ష్మణ్ మహారాజ్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## ప్రజల అవగాహన కొరకే మోడల్ హౌస్ నిర్మాణం

**- గృహ నిర్మాణ శాఖ డిఈ రాజయ్య**

అక్షర వేదం/నర్సింహులపేట, 19:ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు అవగాహన కల్పించేం దుకే మోడల్ హౌస్ నిర్మాణం చేపడుతున్నట్లు గృహ నిర్మాణ శాఖ డిఈ రాజయ్య తెలిపారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి స్థానిక ఎంపీడీఓ కిన్నెర యాకయ్యతో కలిసి ముగ్గు పోశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇల్లును నిర్మించాలనే ప్రభుత్వ ఉద్దేశంతో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా.. అనే సందేహం ప్రజల్లో నెలకొందని దీనిని నివృత్తి చేయడానికే ప్రజలకు అవగా హన కల్పించే విధంగా మోడల్ హౌస్ నిర్మాణం చేపడుతు న్నామని,అన్ని హంగులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేస్తామ న్నారు. ఇంటి నిర్మాణ కొలతలు 400 చదరపు అడుగుల విస్తీర్ణ ంతో ఇంటి నిర్మాణం చేపట్టనున్నామని రెండు తలుపులు, రెండు కిటికీలు,ఒక వెంటీ లేటర్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తునట్లు తెలిపారు.

